www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -324 శనివారం 8 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే...



**మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి**

**రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదన్న రేవంత్ రెడ్డి**



- **పిసిసి కార్యవర్గానికి గ్రీన్‌సిగ్నల్..**
- **నలుగురువర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికిఅవకాశం**
- **మాదిగ, ముస్లిం,లంబాడ, రెడ్డి వర్గాల వారికి ఛాన్స్**
- **15 నుంచి 20 మంది ఉపాధ్యక్షులు**
- **ఖర్గేతో సిఎం, డిప్యూటీ సిఎం భేటీ**
- **కులగణన నివేదిక సమర్పణ**
- **వర్గీకరణ ప్రక్రియను వివరించినరాష్ట్ర నేతలు**

తెలంగాణ కేబినెట్ విస్తరణపై హైదరాబాద్,ఫిబ్రవరి7ప్రజావినికిడి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను మాత్రం ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదన్నారు.ప్రతిపక్ష నేతలపై కేసుల విషయమై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతామన్నారు.

# ఆర్థిక మోసాలకు ఆర్‌బీఐ చెక్

- భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక బ్యాంక్.ఇన్
- నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్
- ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



హైదరాబాద్,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతోనే ఈ నిర్ణయమన్న ఆర్‌బీఐ గవర్నర్ పెరుగుతున్న ఆర్థిక మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. భారత బ్యాంకుల వెబ్ డొమైన్ ఇక నుంచి బ్యాంక్.ఇన్ కలిగి ఉండాలని, అలాగే నాన్ బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్ ఉండాలని సూచించింది. డిజిటల్ చెల్లింపుల్లో మోసాలు పెరుగుతున్న వేళ... బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఇందులో భాగంగానే బ్యాంకు డొమైన్లు ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో బ్యాంక్.ఇన్ ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆ తర్వాత ఫిన్.ఇన్ రిజిస్ట్రేషన్లు స్వీకరించనున్నట్లు గవర్నర్ చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ (ఐడీఆర్‌బీటీ) దీనికి రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తుంది. అలాగే దేశంలో జారీ అయిన కార్డుల ద్వారా ఇతర దేశాలలో జరిగే లావాదేవీలకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ (ఏఎఫ్ఏ)ను జోడించనున్నట్లు కూడా గవర్నర్ తెలిపారు. ఇతర దేశాల్లో మర్చంట్ ఉన్నప్పుడు సురక్షిత లావాదేవీలు నిర్వహించడానికి ఈ పద్ధతిని తీసుకొస్తున్నట్లు చెప్పారు.

# మరో భారీ పెట్టుబడి

- **రూ.500 కోట్లతో భారీ విస్తరణకుహెచ్‌సి రోబోటిక్స్ అంగీకారం**
- **ఈ ఏడాది కొత్తగా 500 మందికి, మూడేళ్ళలో 2వేల మందికి ఉద్యోగాలు**
- **ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీకంపెనీలు**
- **మేం పెట్టుబడులుతీసుకొస్తుంటే ప్రతిపక్షాల తప్పుడుప్రచారం**
- **చిన్న, మధ్యతరహాపరిశ్రమలకు అండగా ఉంటాం**
- **ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**



హైదరాబాద్: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి, తెలంగాణ యు వతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీలో కంపెనీల ఏర్పాటుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయని చెప్పారు. **మిగతాది** **2లో...**

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

- **దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు**
- **పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు**
- **తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం**
- **విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. **మిగతాది** **2లో...**

# 13న ట్రంప్‌తో మోడీ భేటీ

- ఈ నెల 10 నుంచి ఫ్రాన్స్, అమెరికా దేశాల్లో పర్యటించనున్న ప్రధాని
- ఫ్రాన్స్‌లో థర్మో న్యూక్లియర్ కేంద్రం సందర్శన
- ఎఐ సదస్సుకు మేక్రాన్‌తో కలిసి అధ్యక్షత వహించనున్న మోడీ


2లో.



# మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ

**దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ**

**మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు**



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది.రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇదివరకే విడుదల చేసింది. ఇదిలా ఉండగా, కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల నవీకరణలను కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునే వెసులుబాటును కల్పించింది.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనికి నిర్దిష్టమైన గడువు అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డును అందిస్తామని తెలిపింది.

# లిఖితపూర్వకంగా త్వరలోస్పందిస్తాం

- **రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం**
- **మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపణ**
- **రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను గౌరవిస్తున్నామన్న ఈసీ**



# ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం

**సమ్మెకు దిగుతామని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు**

**21 డిమాండ్లతో నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ జేఏసీ**



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
ఈ నెల 10వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు చర్చలకు హాజరు కావాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని, ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం ఆహ్వానించింది. తమ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఫిబ్రవరి 9వ తేదీ లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ గత నెల 27న బస్ భవన్‌లో ఆపరేషన్స్ ఈడీకి సమ్మె నోటీసును అందజేసింది. 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేయడంతో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది.ఈ మేరకు కార్మిక శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని, రెండు పీఆర్సీలను అమలు చేయాలని, 2021 వేతన సవరణను అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీయే కొనుగోలు చేసి నడపాలని, ఇలా మొత్తం 21 డిమాండ్లను

# కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే...

(మొదటి పేజీ తరువాయి)
టిపిసిసి కార్యవర్గ కసరత్తు కొలిక్కి వచ్చింది. ఈ రెండు రోజుల్లో ఏఐసిసి నుం చి స్పష్టమైన ప్రకటన వస్తుందని సమాచారం. అందులో భాగంగానే శుక్రవారం టి కాంగ్రెస్ నేతలతో కెసి వేణుగోపాల్ చర్చలు జరిపారు. రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతలతో ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీలతో ఆయన చర్చించారు. పిసిసి కార్యవర్గం కూర్పు, మంత్రివర్గ విస్తరణపై నేతల అభిప్రాయాలను కెసి వేణుగోపాల్ అడిగి తెలుసుకున్నా రు. పిసిసి కార్యవర్గం ప్రకటించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది.

ఒకటి, రెం డు రోజుల్లో అధికారికంగా పిసిసి కార్యవర్గాన్ని ప్రకటించనుండగా అందులో సామాజిక సమీకరణాలు బేరీజు వేసుకొని ఒక మాదిగ, ఒక ముస్లిం, ఒక లంబాడా, ఒక రెడ్డి వర్గాలతో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించాలని హైకమాండ్ భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. వీరితో పాటు 15 నుంచి- 20 మంది వరకు ఉపాధ్యక్షులు ఉండే అవకాశం ఉందని, అలాగే పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు సంబంధించి కూడా అన్ని జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏఐసిసి సూచించినట్టుగా తెలిసింది. ప్రస్తుతానికి మంత్రివర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నా మంత్రివర్గ కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను పార్టీ అధిష్టానం సేకరించినట్టుగా తెలిసింది. అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి అభిప్రాయాలను సేకరించినట్లుగా సమాచారం. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని, కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ కాంగ్రెస్ నేతలు పేర్కొంటుండడం విశేషం.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అందజేశారు. ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రంగా రూపొందించామని ఖర్గేకు వారు వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసినట్లు వారు ఆయనతో పేర్కొన్నారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రంలో బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆ సభకు రావాలని ఖర్గేను వారు ఆహ్వానించారు.

6 మంత్రివర్గ ఖాళీల భర్తీ కోసం పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 10 మంది పోటీపడుతున్నారు. ఇప్పటికే మంత్రి పదవి కోసం పోటీపడుతున్న పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్టుగా తెలిసింది. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన నేతలకు ఇప్పటివరకు కేబినెట్‌లో చోటు దక్కలేదు. ప్రస్తుతం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో నిజామామాద్ జిల్లా నుంచి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తప్పనిసరిగా అవకాశం దక్కుతుందన్న ప్రచారం జరుగుతోంది. ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో సామాజిక సమీకరణలు కుదిరితే ఆ జిల్లాల నుంచి సైతం నేతలకు అవకాశం దక్కనుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇక, బిసి సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేరు కూడా పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే ముదిరాజ్ సామాజికవర్గం నుంచి ఒకరిని కేబినెట్‌లోకి తీసుకుంటామని శ్రీహరిని దృష్టిలో పెట్టుకునే సిఎం రేవంత్ ప్రకటించారని ఆ వర్గం నాయకులు గుర్తుచేస్తున్నారు. ఇప్పటివరకు మంత్రివర్గంలో మైనార్టీలు లేకపోవడంతో ఎమ్మెల్సీ అమీర్‌అలీ ఖాన్‌కు అవకాశం దక్కుతుందని సమాచారం. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిజెపిలో ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్‌లు ఇద్దరూ కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి పార్టీ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని టాక్. విస్తరణ జరిగితే తమకు మంత్రి పదవులు తప్పకుండా ఇవ్వాలని ఆ ఇద్దరు ప్రస్తుతం ఒత్తిడి తెస్తున్నట్టుగా తెలిసింది.

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)
దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్ధాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365–బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్‌ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్‌ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## ప్రభాకర్‌ను ఏడురోజుల కస్టడీకి పిటిషన్

హైదరాబాద్,,ఫిబ్రవరి7(ప్రజావినికిడి, ప్రిజం పబ్ కాల్పుల కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తుండటంతో ప్రభాకర్‌ను ఏడు రోజుల పాటు కస్టడీకి కోరుతూ పిటిషన్ వేశారు పోలీసులు. అయితే ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరుగనుంది. అలాగే ప్రిజం పబ్ కేసులో సాఫ్ట్‌వేర్ రంజిత్ అరెస్ట్ అయ్యారు. ప్రభాకర్‌కు రంజిత్ బస్సులో పరిచయం అయ్యాడు. ప్రభాకర్‌కు రంజిత్ బ్యాంక్ అకౌంట్‌లు సమకూర్చి హెల్ప్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరు కలిసి బీహార్‌కు వెళ్లి గన్స్ కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. ప్రభాకర్ అరెస్ట్‌తో పారిపోయిన రంజిత్‌ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బత్తుల ప్రభాకర్ చంచల్ గూడ జైలులో ఉన్నాడు. ప్రభాకర్‌ను విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అతడు చేసిన నేరాలు, నేరచరిత్రను తెలుసుకోవాలనుకున్నారు. 2013 నుంచి నేరాలు చేయడం షురూ చేశాడు బత్తుల ప్రభాకర్. అప్పటి నుంచి వందల చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారుగా 80 నుంచి వంద వరకు బత్తుల ప్రభాకర్‌పై కేసులు ఉన్నాయి. ప్రధానంగా విద్యాలయాలనే టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డాడు. సుమారు 23 కేసుల్లో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు ప్రభాకర్. నేరాలు చేసిన సమయంలో పట్టుబడితే తప్పించుకునేందుకు వీలుగా తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ గన్స్‌ను బీహార్ నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అయితే అతడు గన్స్ ఎప్పుడు కొనుగోలు చేశాడు.. గన్స్ కొనుగోలులో సహకరించిన వారు ఎవరు అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. అందుకు అనుగుణంగా బత్తులను కస్టడీకి కోరుతున్నారు పోలీసులు. మరోవైపు కొల్లగొట్టిన సొమ్మునంతా ఎక్కడ దాచాడు.. ఎవరెవరకి ఇచ్చాడనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఇక అతడికి ఎవరైనా సహకరించారా అనే అంశాలపై కూడా విచారణ జరిపిన పోలీసులకు రంజిత్ పేరు బయటకు వచ్చింది. బత్తుల ప్రభాకర్‌కు రంజిత్ సహకరించినట్లు గుర్తించిన పోలీసులు.. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రంజిత్ సహకారంతో గన్స్ కొనుగోలు చేసిన నేపథ్యంలో వీరిద్దరికీ ఎవరు సహకరించారు అనే అంశాలపై విచారించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

.........................................................................

# మరో భారీ పెట్టుబడి


(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్ వర్క్ కు చెందిన హెచ్ సీ రోబోటిక్స్ ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఆ వివరాను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెం టిలియాన్ నెట్ వర్క్ హెచ్‌సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సం బంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధితో పాటు పలు రం గాల్లో సేవలుఅందిస్తూ 2వేల మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టేందుకు ముందుకువచ్చారని, ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయని, ఈ సంఖ్య మూడేళ్లలో 2వేలకు చేరుతుందన్నారు.ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ కంపెనీలు : ఇప్పటివరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్‌కే పరిమితమయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభగల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించామన్నారు.అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, ఆ దిశగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. సెంటిలియాన్ నెట్ వర్క్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్‌లో ప్రారంభించిందని, మరికొన్ని సంస్థలు కూడా ముందుకువచ్చాయని వివరించారు. రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమాలకు అండగా ఉంటామని, వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4,500 కోట్లు 2016 నుంచి పెండింగ్ లో ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే ఈ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నామన్నారు. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన్ హెల్త్ క్లినిక్ పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామని, దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యధావిధిగా కొనసాగిస్తామని చెప్పారు.

పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని,గత ఏడాది దావోస్ లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 ప్రాజెక్టులు పట్టాలెక్కాయని, 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉందన్నారు. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది కూడా మేం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నామని, తాము తాము ఉద్యోగాలను కల్పించేందుకు పాటుపడుతుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామికవేత్తలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదని, రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించామన్నారు. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. తమకు రాజకీయాలు కాదని, రాష్ట్రాభివృద్ధే ముఖ్యమన్నారు. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్నా పాలసీలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెంటిలియాన్ నెట్ వర్క్, ఛైర్మన్ ఎండీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

### ఆందోళన కలిగిస్తున్న వరుసగా ఫుడ్‌పాయిజన్ కేసులు :

### మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు బాధాకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా దామరవంచ గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి, విద్యార్థులు ఆస్పత్రి పాలు కావడం ఈ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒకటి కాదు రెండు కాదు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వందల్లో నమోదయ్యాయని అన్నారు.వందల మంది విద్యార్థులు ఆస్పత్రి పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ ఆహారం విద్యార్థులకు పెడితే అరెస్టులు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు.అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా గురుకులాల తీరు ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదు అనేందుకు గురుకులాల దీన స్థితే నిదర్శనమని అన్నారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# 13న ట్రంప్‌తో మోడీ భేటీ

న్యూఢిల్లీ:,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటించనున్నారు. ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు రెండు దేశాల్లో ఆయ న షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రధానమంత్రి పర్యటన వివరాలను శుక్రవారంనాడు వెల్లడించింది. ఫ్రాన్స్ పర్యటనలో ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యూయెల్ మేక్రాన్‌తో భేటీ కానున్నారు. మేక్రాన్‌తో కలిసి కృత్రిమ మేథపై యాక్షన్ సమ్మిట్‌లో పాల్గొంటారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి మిస్త్రీ తెలిపారు. ఆ సమ్మిట్‌కు మేక్రాన్‌తో కలిసి మోడీ అధ్యక్షత వహించనున్నారని వివరించారు.

అంతర్జాతయ థర్మో న్యూక్లియ ర్ రియాక్టర్‌ను మోడీ సందర్శించనున్నారని, థర్మో న్యూక్లియర్‌తో భారత్ ఇప్పటికేభాగస్వామిగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఇక మే 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు దేశాధినేతలు చర్చించనున్నారు. వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో ఇరువురి భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. అదే విధంగా భారత్‌కు అక్రమ వలసదారుల తరలింపు విధానం కూడా చర్చకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.అక్రమ వలసదారుల జాబితాలో 487 మంది భారతీయులు%అమెరికా నుంచి బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు విదేశాంగ కార్యదర్శి మిస్త్రీ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం అధికారికంగా తెలియజేసినట్లు పేర్కొన్నారు. సంకెళ్లు వేసి వలసదారులను తరలిస్తున్న తీరుపై అమెరికాకు తమ నిరసన తెలియజేసినట్లు మిస్త్రీ వివరించారు. అక్రమంగా అమెరికా వెళ్లిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకురావడానికి చర్యలు చేపడ్తున్నామన్నారు.

## రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం

**మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపణ**

**రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను గౌరవిస్తున్నామన్న ఈసీ**

**త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామన్న కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిలీ,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది.ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 8 ఫిబ్రవరి 2025

# వ్యవసాయరంగం బలోపేతంతోనే ఆర్థికాభివృద్ధి

**దిగుమతులను తగ్గించి..స్వయం సమృద్ధి సాధించాలి**

**వ్యవసాయాధారిత పరిశ్రమలకు ఊతమివ్వాలి**



న్యూఢిల్లీ:,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశంలో సమజవనరులు ఉన్నా, ఇంకా దిగుబడులపై ఆధారపడుతున్నాం. వంటనూనెలు, పప్పుల దిగుమతులపై పునరాలోచన చేయాలి. సొంతంగా ఆహారధాన్యాలను ఉత్పతత్ఇ చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలి. కార్పోరేట్లకు ఇస్తున్న రాయితీలను రైతులకు కూడా వర్తింపచేసి పంటలను పండించుకునే దిశగా అడుగులు వేయాలి. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం లేదు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింత లు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించడం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.


# మహాశివరాత్రికి శ్రీశైలం ముస్తాబు

## ఏర్పాటు పూర్తి చేస్తున్న అధికారులు



హైదరాబాద్,:ఎ,ఫిబ్రవరి7ప్రజావినికిడి, మహాశివరాత్రికి శ్రీశైలం అవుతోంది. ప్రతీ ఏటా శివరాత్రి వేళ శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సైతం ఈ మేరకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్య లో భక్తులు తరలి వస్తారనే అంచనాలతో ఏర్పాట్ల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మార్చి1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, తెలంగాణ టూరిజం శ్రీశైలం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేస్తోంది. ఈ నెల 26న మహా శివరాత్రి. ప్రముఖ క్షేత్ర శ్రీశైలంలో ఈ నెల 19 నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రాల నుంచి శ్రీశైలానికి తరలి రానున్నారు. దీంతో, భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక.. తెలంగాణ టూరిజం శాఖ తాజాగా శ్రీశైలం వంటి ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. రెండు రోజుల పాటు సాగే యాత్ర కోసం పెద్దలకు రూ 2,999 తో, అదే విధంగా పెద్దలకు రూ 2,392 విలువ చేసే ప్యాకేజీలను వెల్లడించింది. శ్రీశైలం యాత్ర ప్రత్యేకంగా రెండు బస్సులను కేటాయించారు. వాటిలో ఒక ఏసీ బస్సు కూడా ఉంది. నాన్-ఏసీ బస్సు ప్యాకేజీ ధరలను ప్రకటించారు. నాన్ ఏసీలో పెద్దలకు రూ 2 వేలు, పిల్లలకు రూ 1,600 గా ఖరారు చేసారు. రెండు రోజులు వసతి సౌకర్యం కల్పించారు. ఉదయం 8:30 గంటలకు టూరిస్ట్ భవన్ నుండి ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. టూర్ లో భాగంగా మధ్యలో సాక్షి గణపతి ఆలయాన్ని సందర్శించవచ్చు. వారిని నేరుగా హోటల్‌కు తీసుకెళ్తారు. శ్రీశైల దర్శనం రెండవ రోజు సాయంత్రం లేదా తెల్లవారుజామున చేసుకునే విధంగా ప్లాన్ చేసారు. రోప్‌వే (పాతాళ-గంగా), ఫలధార, పంచధార, శిఖర, చివరకు ప్రతిష్టాత్మకమైన శ్రీశైలం ఆనకట్టను సందర్శనకు అవకాశం కల్పించనున్నారు. సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం ఉంటుంది.

# కుంభమేళాలో మరో అగ్ని ప్రమాదం



న్యూఢిల్లీ,:,ఫిబ్రవరి7ప్రజావినికిడి, మహా కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. కుంభమేళాలో వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంలో ఇలాంటి ఘటనలు టెన్షన్ కలిగిస్తున్నాయి. మౌని అమావాస్య సందర్భంగా జనవరి 29వ తేదీన కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో 30కి పైగా మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 60 మంది గాయపడ్డారని సమాచారం. తాజాగా శంకరాచార్య మార్గంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కుంభమేళా మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం ఇది నాలుగోసారి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాల కోసం కోట్లలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో నెటిజన్స్ కోరుతున్నారు.

# అమెరికాలోనూ ఉద్యోగుల కోత

**ట్రంప్ చర్యలతో స్వదేశంలోనూ వ్యతిరేకత**



హైదరాబాద్,:,ఫిబ్రవరి7ప్రజావినికిడి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. సీసీపైనా ఆంక్షలు.. మరోవైపు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

# స్థానిక సమరానికి సమాయత్తం




హైదరాబాద్:,ఫిబ్రవరి7ప్రజావినికిడి, రాష్ట్రంలో గ్రామపంచాయతీలు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇంతర సిబ్బందికి ఎంపిక చేయాలని ఎన్నికల సంఘం కలెక్టర్లను ఆదేశించింది. ఈనెల 15లోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. ఈ నెల 10, 12, 15న పిఒ, ఎపిఒలకు శిక్షణ ఇవ్వనుండ గా, 10వ తేదీలోగా సిబ్బందిని నియమించాల ని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌ల పదవీకాలం జులైలో ముగుస్తున్న నేపథ్యంలోఈ నెల 10వ తేదీన ఓటరు జాబితాను ప్రచురించాలని ఎన్నికల సంఘం తెలిపింది. ఎంపిడిఒలు,అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారులు పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని ఎన్నికల సంఘం కార్యదర్శి అశోక్‌కుమార్ తెలిపారు. పోలింగ్ స్టేషన్ల గుర్తింపునకు ఈ నెల 11న పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించి,13న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. 15న పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ప్రచురించాలని అన్నారు. ముందుగా జెడ్‌పిటిసి, ఎంపిటిసి, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఫిర్యాదు చేయటానికి వస్తే లొంగదీసుకున్నాడు

**మాయమాటలు చెప్పి మోసం**



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన యువతిని మాయమాటలతో నమ్మించి ఆమెను లొంగదీసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ దారుణ మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఈ దారుణానికి పాల్పడ్డ కానిస్టేబుల్ కి అంతకు ముందే వివాహం జరగడం ఒక ట్విస్ట్ అయితే.. చివరికి తన భార్యతో కలిసి బాధిత యువతిపై దాడి చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. 31 ఏళ్లు ఉన్న బాధిత యువతి ఓ కేసులో డబ్బులు వచ్చేలా చూడాలని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చింది. అక్కడ ఉన్న సుధాకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఆమెతో మాటలు కలిపాడు. ఆ మహిళతో పరిచయం పెంచుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అనంతరం ఆమెను తన ఇంటికి రప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరుచుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలోనే పెళ్లి విషయం మాట్లాడుదామని, తన అమ్మానాన్నలకు పరిచయం చేస్తానని భార్యలేని సమయంలో ఇంటికి రప్పించి అత్యాచారం చేశాడు. ప్రతిసారి ఏదో ఒకలా ఆమెకు మాయమాటలు చెప్పి తన లైంగిక వాంఛలను తీర్చుకుంటూ పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాధితురాలు గర్భం దాల్చడంతో తన నిజస్వరూపం బయటపెట్టాడు. అప్పటికే తనకు పెళ్లి జరిగిందని అబార్షన్ చేయించుకోమని సలహా ఇచ్చాడు. అంతే కాకుండా అబార్షన్‌కు ఒత్తిడి చేసి ఆమెతో మాత్రలు బలవంతంగా టాబ్లెట్లు మింగించాడు. మరోసారి యువతి ఇంటికి వెళ్లి బలవంతంగా ఫినాయిల్ తాగించాడు. ఆ తర్వాత మరోసారి ఆమెను ఇంటికి పిలిపించుకుని దాడి చేశాడు. అంతటితో ఆగకుండా తన భార్య సింధూజ, స్నేహితుడి కళ్యాణ్ గౌడ్‌లతో కలిసి ఆమెపై దాడి చేయించాడు. చివరికి తనకు జరిగిన అన్యాయంపై బాధితురాలు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో కానిస్టేబుల్ బాగోతం వెలుగులోకి వచ్చింది. ఇక ప్రస్తుతం సీపీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్‌రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పోలీసుయలు వెల్లడించారు. అలానే సుధాకర్‌రెడ్డి భార్య సింధూజ, స్నేహితుడు కళ్యాణ్ గౌడ్‌లపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# శంషాబాద్‌లో అక్రమ హెూర్డింగ్‌లను తొలగించిన హైడ్రా అధికారులు

**బెంగళూరు జాతీయ రహదారికి అనుకొని ఇరువైపుల హెూర్డింగుల ఏర్పాటు**

**మున్సిపల్ అధికారులతో కలిసి తొలగించిన హైడ్రా**

**అక్రమ డంపింగ్‌పైనా కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయం**



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు అక్రమ హెూర్డింగులను తొలగించారు. బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూర్డింగులను మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా తొలగించింది.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 17 హెూర్డింగ్‌లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగి వాటిని తొలగించింది. అక్రమ హెూర్డింగ్‌లపై చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు తెలిపారు.ఇదిలా ఉండగా, నిర్మాణ రంగ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను అక్రమంగా డంప్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తున్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సీజ్ చేశాయి.

# కులగణన కాదది
# కాంగ్రెస్ కుతంత్రాల గణన..

**స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కులగణన డ్రామాలు..**

**మంద కృష్ణ డప్పు దెబ్బకు దిగివచ్చి వర్గీకరణ సంబురాలా..?**

**దేశానికే ఆదర్శం అన్నారు,కులాల వాడల్లో బొక్క బోర్లా పడ్డారు..!**

**కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పేరుతో అణగారిన వర్గాలకు అన్యాయం చేయాలని చూస్తే ఖబర్దార్..**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి..**



ప్రజావినికిడి,(కొందుర్గు):
నేడు కొందుర్గు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కులగణన, వర్గీకరణ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటి 2024వ సంవత్సరం నాడు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇస్తే ఇంతకాలం కాలయాపన చేసి సరిగ్గా ఈరోజు మందకృష్ణ అన్న "లక్ష డప్పులు వేల గొంతులు" కార్యక్రమానికి బెదురుకొని ఆగమేఘాలమీద వర్గీకరణకు సై అంది ప్రభుత్వం.అదేవిధంగా గత సంవత్సరం నవంబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమం అట్టహాసంగా కొనసాగిన చివరకు రిపోర్టు తుస్సు మనిపించింది.గతం కంటే బీసీల జనాభా తగ్గించి చూపించడం జరిగిందని సొంత పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుందని,మీ సొంత పార్టీ నాయకులకే మీ సర్వేపై నమ్మకం లేనప్పుడు ప్రజలు ఏ విధంగా సర్వేను స్వీకరించాలో చెప్పాలని అన్నారు. ఏదో బీసీలను ఉద్ధరిస్తాం అనే మాయమాటలు చెప్పి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓట్లు కొల్లగొట్టడానికి కులగణన డ్రామాలు చేసిన కాంగ్రెస్ పార్టీ రిపోర్టులో మాత్రం తప్పుడు లెక్కలు చూపించింది.నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పారదర్శకమైన కులగణన చేసి చూపాలని అన్నారు. దేశంలోకెల్లా ఆదర్శవంతమైన పని చేసి చూపుతున్నామని పొంకణాలు కొట్టిన కాంగ్రెస్ వంకరలు తిరిగి బోర్లా పడిందన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరిగితే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని అన్నారు.

# ఫిజియోథెరపీతో పాటు ఎక్స్‌ర్సైజ్ ముఖ్యం..

## డాక్టర్ పృథ్వి..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
నేటి జీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో ఓ రకంగా మనుషలకు జలుబులే కాకుండా శరీరంలో పలు ప్రాంతాలలో నొప్పులు రావడం సహజంగా మారింది.ముఖ్యంగా ప్రతి ఒక్కరికి కాళ్ల నొప్పులు,నడుము నొప్పులు తదితర నొప్పులు వాతం వల్ల కూడా రావడం సహజమే.కానీ కొన్నింటికి ఫిజియోథెరపీ ద్వారా చేయడంతో తగ్గుతాయని ప్రజల నమ్మకం.కానీ ఫిజియోథెరపే కాదు దానితో పాటు ఎక్స్‌ర్సైజ్ చేయడం కూడా చాలా ముఖ్యమని ఫిజియోథెరపీ డాక్టర్ పృథ్వి అన్నారు. హైదరాబాద్ అంబర్పేట్ గోల్నాకా డివిజన్ వైకుంఠ దామ ము పక్కన హనుమాన్ దేవాలయముపై ఉచిత ఫిజియోథెరపీను ప్రతిరోజు చేయడం జరుగుతుంది.ప్రతి రోజు ఇక్కడకు పేషెంట్స్ రావడం జరుగుతుంది.వారికి సరైన ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా నయం అవుతుంది. ఒక్కో పేషెంట్ ను బట్టి ఒక్కో రకమైన ఒక్కో విధంగా వారికి ట్రీట్ మెంట్ చేసి నయం చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడికి వచ్చే ప్రతి ఒక్క పేషెంట్స్ కనీసం ఏడు రోజుల నుండి పది రోజుల వరకు ఖచ్చితంగా రావడంతో వారికి నయమవుతుందని పేర్కొన్నారు. మందులను వేసుకోవడమే కాకుండా దానితోపాటు ఫిజియోథెరపీ ఎక్స్‌ర్సైజులను ఇక్కడ చూపెట్టడం జరుగుతుందన్నారు. ఎక్స్‌ర్సైజ్ వల్లనే ప్రతి మనిషికి 80 శాతం నొప్పులు తగ్గుతాయన్నారు. ఔషధాలతో పాటు కొన్ని రకాల వ్యాయామాల వల్ల పూర్తిగా కోలుకుంటారని అన్నారు.ఇక్కడ ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు ఉచితంగా ఫిజియోథెరపీని చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఇక్కడ ఫిజియోథెరపీ కాకుండా కొన్ని రకాల ఎక్స్‌ర్సైజులు ఉంటాయని ఒక్కో పేషంట్ కు ఒక్కో విధంగా ఎక్స్‌ర్సైజులను చూపెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇక్కడకు విచ్చేసి ఉచిత ఫిజియోథెరపీని సద్వినియోగం తీసుకోవాలని డాక్టర్ పృథ్వి తెలిపారు.

# మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా ?

## లయోలా అకాడమీలో సెమినార్.. నిర్వహణ..



ప్రజావినికిడి,(హైదరాబాద్):ఆల్వాల్ వింగ్స్ మీడియా మరియు జి5 మీడియా గ్రూప్,21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా,21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ,సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత,పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని నొక్కి చెప్పారు.రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు.

21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ,సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా, అన్ని విద్యా నేపథ్యాల నుండి వచ్చిన వారికి సాధ్యమే అని పేర్కొన్నారు.సరైన ప్రణాళిక,క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్‌లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్‌లో రాణించగలరని చెప్పారు.

ఈ సందర్భంగా,21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్.ఎన్.బి.బాబు ఎస్.జె ఆవిష్కరించారు. సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ శ్రీ సరశ్చంద్ర,డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), శ్రీమతి భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా)తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ,డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు.వింగ్స్ మీడియా జి5 మీడియా తరఫున శ్రీ గిరి ప్రకాష్,శ్రీ గణేష్ హాజరయ్యారు.

# ఫరక్ నగర్ మండలం పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ ఫరూఖ్ నగర్ మండలంలోని నాగుల పల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ,బిసి కుల గణన అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించే సంబరాల్లో పాల్గొన్న.షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అనంతరం షాద్ నగర్ నుండి ఈదులపల్లి వరకు బి.టి రోడ్డు వయా నాగులపల్లి 4.00 %KM%(1.70 కోట్లు,నాగులపల్లి నుండి రాసమళ్ళ గూడ వరకు బీ.టీ రోడ్డు-1.00 %KM% (60 లక్షలు)పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అయన పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# దామరవంచ గురుకులంలో విద్యార్థుల అస్వస్థత



మహబూబాబాద్ ,ఫిబ్రవరి7ప్రజావినికిడి: గూడూరు మండలం, దామెరవంచలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ యూఆర్ బాయ్స్ జూనియర్ కళాశాలలో గురువారం రాత్రి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని గూడూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించి వైద్యం చేయించారు. విద్యార్థులు గుగులోతు సాయి, లకావత్ రాము, బానోతు యాకూబ్, బానోతు అనిల్ అస్వస్థతకు గురైనట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరన్న తెలిపారు. కాగా, ఈ నలుగురు రాత్రిపూట సాంబర్లో గుడాలు వేసుకొని తినడం వల్ల విరోచనాలు, వాంతులు కావడంతో ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు తెలిపారు. కాగా వీరిని శుక్రవారం సాయంత్రం డిశ్చార్జి చేస్తామని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న అయోధ్యపురం పిహెచ్‌పి డాక్టర్ యమునకళాశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులందరినీ పరీక్షించి ఈ సంఘటన ఫుడ్ పాయిజన్ వల్ల కాదని, అస్వస్థతకు గురయ్యారే తప్పా అంతకుమించి ఏమీ కాలేదని నలుగురు విద్యార్థులు పూర్తిగా కోలుకుంటారని అన్నారు. స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఒ ఎర్ర వీరస్వామి గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని గురుకులంలో తనిఖీ చేశారు. దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్, డిప్యూటీ వార్డెన్‌లను విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

**ఫుడ్ పాయిజన్ కాదు.. ప్రిన్సిపాల్ హేమంత్**

తమ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాలేదని, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ యూఆర్ బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం ఆ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురిచెందొద్దని, ఎప్పటికప్పుడు వైద్యులు చక్కని వైద్యం అందిస్తున్నారని అన్నారు.

# తీన్మార్ మల్లన్న గురించి మాట్లాడటం దండగ : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,,ఫిబ్రవరి7ప్రజావినికిడి,
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గురించి మాట్లాడటం వృథా అని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన గురించి మాట్లాడేంత సమయం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో, ఆయనపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డి నోటీసులు పంపించినట్లు తాను వార్తా పత్రికలలో చూసి తెలుసుకున్నానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 56.6 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థి మృతి బాధాకరం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## కోరమోని నిరజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..





ప్రజావినికిడి, (షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలోని సిఎస్కే విల్లాస్ కు చెందిన నీరజ్ అనే పదవ తరగతి విద్యార్థి శాస్త్ర ప్రైవేటు పాఠశాల భవనం పైనుంచి పడి మృతి చెందడం చాలా బాధాకరమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులను ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్ ఖాన్,చెంది తిరుపతి రెడ్డి,జాకారం చంద్ర శేఖర్,ముబారక్ అలీ ఖాన్,ఇబ్రహీం,పురుషోత్తం రెడ్డి,ప్రవీణ్,సందీప్,రాయికల్ శ్రీను,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నీతి ఆయోగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



అమరావతి,,ఫిబ్రవరి7ప్రజావినికిడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరి నేతృత్వంలోని బృందం సమావేశమైంది. భేటీ కోసం శుక్రవారం ఉదయం సచివాలయానికి చేరుకుంది నీతి ఆయోగ్ బృందం. ఈ సందర్భంగా సుమన్ బేరీ నేతృత్వంలోని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులతో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ భేటీ అవనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వికసిత్ ఏపీ - 2047 విజన్ డాక్యుమెంట్‌పై చర్చించనున్నారు. ఏపీలో అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై భేటీలో చంద్రబాబు, పయ్యావుల చర్చించనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పనగారియాను సీఎం చంద్రబాబు, పయ్యావుల కలిసిన విషయం తెలిసిందే. నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంలో కీలక బృందం ఈరోజు ఏపీకి వచ్చారు. ఏ.ముత్తు కుమార్ ఐఏఎస్, పార్థసారథి రెడ్డి ఐఏఎస్. కె. కిషోర్ భేటీలో పాల్గొన్నారు. అలాగే నీతిఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ ఈ భేటీకి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వికసిత్ ఏపీ- 2047 విజన్ డాక్యుమెంట్‌పై ప్రధానంగా చర్చించనున్నారు. ఏపీకి ఉన్న అప్పులు వాటితో పాటు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితిని వారికి వివరించనున్నారు. 16వ ఫైనాన్స్ కమిషన్‌ను కూడా కలిసిన నేపథ్యంలో రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రప్పించుకోవడంతో పాటు పన్నుల్లో వాటా, వివిధ కేంద్ర ప్రయోజిత పథకాల్లో రావాల్సిన వాటాలపైన రాష్ట్రం తీసుకుంటున్న చర్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై వీరి భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగే అవకాశం ఉంది.

# ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యం

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





అమరావతి,ఫిబ్రవరి7ప్రజావినికిడి, ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు. అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

..............................................................


# పోలీసు విచారణకు హాజరైన వర్మ



అమరావతి,ఫిబ్రవరి7ప్రజావినికిడి, వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసు విచారణకు హాజరయ్యారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో వర్మపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి రాంగోపాల్ వర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీంతో టీడీపీ మండల కార్యదర్శి రామలింగం వర్మపై ఒంగోలు జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు గత ఏడాది నవంబర్ 10న వర్మపై కేసు నమోదైంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు హాజరుకావాలని ఆర్జీవీకి పలుమార్లు నోటీసులు పంపారు. అయితే, తనపై నమోదైన కేసు కొట్టేయాలని వర్మ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఇటీవల ఫిబ్రవరి 4న విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఈనెల 7న విచారణకు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్జీవీ కోరారు. విచారణకు రావాలని అధికారులు పలుమార్లు నోటీసు ఇచ్చినా పోలీసుల విచారణకు డుమ్మా కొడుతూ వచ్చిన ఆర్జీవీ నేడు పోలీసుల విచారణకు హాజరయ్యారు. న్యాయవాది సమక్షంలో అధికారులు ఆయనను విచారిస్తున్నారు.

# వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీకి ఇడి షాక్

### హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు



విశాఖపట్నం,ఫిబ్రవరి7ప్రజావినికిడి, వైకాపా మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్టనర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ఎ÷-లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.



# థామ్సన్ రాయిటర్స్ వారి ఆధ్వర్యంలో

# ట్రాన్స్ జెండర్స్ కు ఉచిత శిక్షణ కు చేయూత..





**ప్రజావినికిడి,( రామంతపూర్):** మౌంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్(యం ఎస్ ఐ)రామంత పూర్ లో ఫిబ్రవరి 2025 గురువారం రోజున థామ్సన్ రాయిటర్స్ వారి పూర్తి సహకారంతోడ్రీమ్ ఇండియా నెట్‌వర్క్ (డిఐఎన్)మౌంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్‌స్టిట్యూట్‌క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ కమ్యూనిటీకి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్రత్యేకంగా టైలరింగ్ మరియు బ్యూటీషియన్ శిక్షణ, హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడానికి పూర్తిగా ముందుకు వచ్చారు.కృతజ్ఞత వ్యక్తం చేయబడింది.డిఐఎన్ సిబ్బంది బ్రదర్ ర్గీస్



ముకుంద్ మాల మహిళా కమిషన్ సెక్రటరీ పద్మజ,భూమిక,సత్యవతి, వాసవి, వాసవి కిన్నార్ వెల్ఫేర్ సొసైటీ, ఆర్తి, భావన బ్యూటీషియన్ ట్రైనర్ మరియు టైలరింగ్ శిక్షకులు ఎన్ జి ఓ మద్దతుదారులు, అధికారిక ప్రతినిధులు మరియు స్పీకర్లు ప్రారంభోత్సవం ఒక అద్భుతమైన అవకాశంగా భావించబడింది మరియు దీనిని సాధ్యం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



తెలియజేసారు.ఈ మేటర్ తో పాటు శిక్షణ తీసుకున్న టైలరింగ్ వాళ్లకి టైలరింగ్ మిషన్ ఇవ్వబడుతుంది బ్యూటీ పార్లర్ నేర్చుకున్న వాళ్లకి బ్యూటీ పార్లర్ కిట్ ఇవ్వబడుతుంది.అని థామ్సన్ రాయిటర్స్ వారు అన్నారు.

# ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు... ఎవరినీ తక్కువ చేయడానికి కాదు

**: సీఎం చంద్రబాబు**

**మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన సీఎం చంద్రబాబు**


**ప్రథమ స్థానంలో ఫరూఖ్... చివరిస్థానంలో వాసంశెట్టి సుభాష్**

**చంద్రబాబుకు 6వ ర్యాంకు**

**తాను కూడా మెరుగుపడాల్సి ఉందని అంగీకరించిన చంద్రబాబు**

**రాష్ట్ర మంత్రుల పనితీరుపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**


**ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు**



అమరావతిఫిబ్రవరి7ప్రజావినికిడి, రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. "టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు. ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారధి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక







# సమంత చాలా దురదుష్టవంతురాలు : శోభిత

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం గీత ఆర్ట్స్ బ్యానరులో అల్లు అరవింద్ భారీ బడ్జెట్ తో నిర్మించిన తండేల్ సినిమా థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఈ సినిమా గురించి అక్కినేని కొత్త కోడలు శోభిత ధూళిపాళ సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టింది. ఈ సినిమా కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని, థియేటర్లలో ఈ సినిమా కచ్చితంగా చూస్తానని చెప్పింది. నాగచైతన్య-సాయిపల్లవి ప్రేమకథను వెండితెరపై చూసి ఆస్వాదిస్తానని ఆ పోస్ట్ లో పేర్కొంది. ఈ సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు నాగచైతన్య తండేల్ పైనే దృష్టి పెట్టారని, ఇప్పటివరకు తాను నాగచైతన్యను గడ్డంతో చూసి విసుగెత్తిందని, ఇకనైనా గడ్డం తీయి సామీ.. నీ ముఖం దర్శనం చేసుకుంటాను అంటూ రాసుకొచ్చింది. తేండల్ చిత్రంలోని అసాధారణమైన ప్రేమ కథను అందరూ చూసేవారు తాను ఎదురుచూడని, విడుదల రోజే చూసేస్తానని చెప్పింది. అయితే ఒకనొక సందర్భంలో సమంత చాలా దురదృష్టవంతురాలు అని శోభిత చేసిన వ్యాఖ్యలు వైరలవుతున్నాయి. వివాహమై రెండు నెలలవుతోంది. కొత్త కోడలుగా అక్కినేని కుటంబంలో మంచిపేరు తెచ్చుకుంది. వివాహమైన తర్వాత ఇటీవలే తొలిసారిగా ఈ జంట బయట దర్శనమిచ్చింది. నాగచైతన్య-శోభిత చాలా సంతోషంగా ఉన్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్కినేని లాంటి పెద్ద కుటుబంలోకి కోడలిగా అవకాశం వస్తే సమంత చాలా దురదృష్టవంతురాలై దాన్ని పోగొట్టుకుందంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ఏదేశమైనప్పటికీ శోభిత ధూళిపాళ చాలా అదృష్టవంతురాలంటున్నారు. నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అల్లు అర్జున్ హాజరు కావాల్సి ఉన్నప్పటికీ అభిమానులు భారీ స్థాయిలో వస్తే తొక్కిసలాట జరుగుతుందనే ఉద్దేశంతో ఆయన రాలేదంటున్నారు.

# ఇక తెరపైకి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ



మోక్షజ్ఞ

నందమూరి బాలకృష్ణ వరుసగా సినిమాలు చేస్తూనే మొన్నటివరకు అన్ స్టాపబుల్ షో చేశారు. దీంతోపాటు తన తనయుడు మోక్షజ్ఞను వెండితెరకు పరిచయం చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఉన్న బాలయ్య తన కొడుకును స్టార్ హీరోగా తీర్చిదిద్దాలంటే తొలి సినిమాగా ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనే యోచనలో ఉన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో వర్మ ప్రశాంత్ వర్మతో సినిమా అని వార్తలు వచ్చినప్పటికీ అతను డబ్బులు భారీగా డిమాండ్ చేశాడని, తన అసిస్టెంట్ తో సినిమా చేయిస్తానని, తాను దర్శకత్వం వహించనని, కథను మాత్రమే ఇస్తానని... ఇలా అనేక రకాలుగా వ్యవహరించడంతో అతనిపై బాలయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి రెండు పీకినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సినిమాకు సంబంధించిన అప్ డేట్ తాజాగా వచ్చింది. ప్రీ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకొని త్వరలోనే సెట్స్ పైకి అడుగుపెట్టబోతోంది. ప్రశాంత్ వర్మ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని దర్శకత్వం వహించనున్నారని, బాలయ్య తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడాలనే ప్రయత్నాల్లో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు నిర్మాత ఎవరు అనేది ఇంకా ఖరారు కాలేదు. ఆమె అయితే మోక్షజ్ఞ సరసన బాగుంటుందంటున్నారు మోక్షజ్ఞ సరసన హీరోయిన్ గా శ్రీలీల నటిస్తుందని గతంలో వార్తలు వచ్చాయి. అయితే శ్రీలీల వద్దని, మీనాక్షి చౌదరి అయితే బాగుంటుందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గోట్, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో బ్లాక్ బస్టర్లను అందుకుందని, తను మోక్షజ్ఞ సరసన హీరోయిన్ అయితే వీరిద్దరి కాంబినేషన్ అదిరిపోతుందని అంటున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరలవుతోంది. చాలామంది అభిమానులు మాత్రం హీరోయిన్ గా మీనాక్షి చౌదరినే ఖరారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత రెండో సినిమాను కూడా బాలయ్య సిద్ధం చేసివుంచారు. అయితే దర్శకుడెవరనేది ఖరారు కాలేదు. వెంకీ అట్లూరి లేదంటే మాస్ సినిమా చేయించాలనుకుంటే బోయపాటి శ్రీనుతో చేయించే అవకాశం ఉందంటున్నారు.

# అందాలతో మంత్రముగ్ధులను చేస్తున్న మాళవిక శర్మ



మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# పెళ్లి చేసుకోకండి : థమన్



ఇప్పుడే సినిమాకు విన్నా.. సంగీత దర్శకుడు తమన్ పేరే వినబడుతోంది. మ్యాగ్జిమమ్ స్టార్ హీరోలందరి చిత్రాలకు తమన్ వాయిస్తున్నాడు. అంత బిజీగా ఉన్నా కూడా ఎప్పుడూ వర్క్ టెన్షన్‌ని తన ఫేస్‌లో కనబడనివ్వకుండా.. నవ్వుతూ ఉండే తమన్ తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడాడు. అలాగే నేటి తరం గురించి మాట్లాడుతూ.. సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. తమన్ మాట్లాడుతూ.. 'ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెట్ అయ్యారు.. ఒకరి మీద వాళ్లు బతకాలని అనుకోవడం లేదు.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైంది.. ఇన్‌స్టాగ్రాం వాడకం ఎక్కువైంది.. జనాల మైండ్ సెట్ మారింది.. కలిసి ఉండే ఆలోచనాధోరణి మారిపోయింది.. పెళ్లి చేసుకున్నా కూడా వెంటనే విడిపోతోన్నారు.. అందుకే నేను ఈ పెళ్లిళ్లు ఇప్పుడు వేస్ట్ అంటున్నాను.. నన్ను ఎవరైనా సలహా అడిగితే మాత్రం పెళ్లి వద్దు అనే అంటాను' అని చెప్పుకొచ్చాడు.మరోవైపు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధి క్యాంపులకు తల సేమియా వ్యాధి గ్రస్తుల చికిత్స కోసం తమన్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. ఫిబ్రవరి 15న విజయవాడ ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో తమన్ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించనున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "లైఫ్ లో దేన్నైనా నిలబెట్టవచ్చు. ట్రస్ట్ ను నిలబెట్టడం చాలా కష్టం. ఎన్టీఆర్ గారు చంద్రబాబు గారు ఎంతోమందికి స్ఫూర్తివంతులు. వారు స్థాపించిన ట్రస్ట్ కార్యక్రమంలో నేను పార్టిసిపేట్ చేయడం గర్వంగా ఉంది. చంద్రబాబు నాయుడు గారి చేసిన అభివృద్ధి ఏంటో మనం చూశాం. ఫిబ్రవరి 15న విజయవాడ లో జరిగే ఈవెంట్ లో ఎన్టీఆర్ గారి ఉత్తమ పాటలు ఉంటాయి. మా టీమ్ మెంబర్స్ ప్రిపేర్ అవుతున్నాం" అని తమన్ అన్నారు.



# ప్రధాని మోదీని కలిసిన అక్కినేని కుటుంబం



అక్కినేని కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం. అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# బాలకృష్ణను సత్కరించిన తెలుగు సినీ ప్రముఖులు



50 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగుతూ... ఓవైపు ఎమ్మెల్యేగా, మరోవైపు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ సేవలందిస్తున్న బాలకృష్ణకు భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బాలకృష్ణ నివాసానికి వెళ్లిన సినీ ప్రముఖులు ఆయనకు అభినందలను తెలిపారు. ఇండస్ట్రీకి చెందిన 10 అసోసియేషన్లు, యూనియన్ల నేతలు బాలయ్యను కలిసి సత్కరించారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, ట్రెజరర్ తుమ్మల ప్రసన్న కుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, 'మా' వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ అమ్మిరాజు, ట్రెజరర్ వి.సురేశ్ తో పాటు తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్, తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్, తెలుగు సినీ, టీవీ జూనియర్ ఆర్టిస్ట్స్ యూనియన్, తెలుగు సినీ, టీవీ అవుట్ డోర్ యూనిట్, తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ నేతలు బాలయ్యను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సినీ నటుడిగానే కాకుండా పరిశ్రమకు, సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా బాలయ్యకు ఈ పురస్కారం దక్కడం గర్వంగా ఉందని చెప్పారు. బాలయ్య మాట్లాడుతూ... ఈ పురస్కారం తనకు, తమ కుటుంబానికే కాకుండా తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవమని అన్నారు. పద్మభూషణ్ తన బాధ్యతను మరింత పెంచిందని చెప్పారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613